RNI NO. 2011/39006

# పబ్లిక్ టుడే

దిన పత్రిక జనం కోసం

చిత్తూరు/తిరుపతి

సంపుటి : 2 సంచిక : 218 సోమవారం 11, ఆగస్టు 2025

పబ్లిషర్ : రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా



శ్రీ విఖనసాచార్యుల సన్నిధికి

## మలయప్పస్వామి

## గ్రామకంఠం భూమి

# కబ్జా

- పట్టా భూములకు దారి లేకుండా రాత్రికిరాత్రి ప్రహరీ నిర్మించిన వైసీపీ నేత డేవిడ్ రాజ్
- భారీగా ముడుపులు
- మా భూములకు దారి ఇవ్వకుంటే ఆత్మహత్యే శరణం అంటున్న బాధితురాలు
- గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు



- మిగతా 3లో..

## తిరుపతిలో ...



# వైసీపీదే రాజ్యం..!

### టీడీపీ అధికార ప్రతినిధి ఎన్‌బీ సుధాకర్‌రెడ్డి

- కోవర్టు నాయకులే కారణం
- నోరు తెరవని ప్రతినిధులు
- పార్టీని ప్రక్షాళన చేయాలి
- టీడీపీ అధికార ప్రతినిధి ఎన్‌బీ సుధాకర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**తిరుపతి బ్యూరో, పబ్లిక్ టుడే**

తిరుపతిలో వైసిపి రాజ్యం కొనసాగుతున్నదని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమి అనుకూల మీడియా టీవీ 5 ఆదివారం నిర్వహించిన " పుణ్య క్షేత్రంలో పాపాత్ములు" అన్న డిబేట్లో మాట్లాడుతూ కూటమిలోని కోవర్టు నేతలే ఇందుకు కారణం అన్నారు. కొంత మంది నాయకులు పగలు కూటమి రాత్రి వైసిపి అన్నట్టు వ్యవహరిస్తున్నందున తనలాంటి వారు నోరు మూసుకోవలసి వస్తోందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన కుమారుడు అభినయ్ రెడ్డిని విమర్శించే ముందు పార్టీ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. వైసిపి నేతలు దౌర్జన్యం చేసి, దొంగ ఓట్లు వేసి గెలిపించిన కార్పొరేటర్లను ఎమ్మెల్యే, మంత్రి నెత్తిన పెట్టుకున్నారని ఘాటైన విమర్శలు చేసారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి అయిన తనకు ఎయిర్ పోర్టులో సీఎం చంద్రబాబు నాయుడును కలిసే అవకాశం ఇంతవరకు దొరక లేదన్నారు. అయితే వైసిపి నుంచి వచ్చిన వారు, ఆఖరికి తోపుడు బండ్ల యజమానులు కూడా సీఎం చంద్రబాబు పక్కన నిలబడి ఫోటోలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువ మాట్లాడితే తనలాంటి వృద్ధుడిని నడి రోడ్డులో కొట్టినా దిక్కు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తను టిడిపి అధికార

- మిగతా 2లో..

# తిరుపతిలో భక్తులకు రక్షణ కరవు

- ❖ భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న ఆటోవాలాలు, టాక్సీ డ్రైవర్లు
- ❖ పట్టించుకోని పోలీసులు
- ❖ శాఖల మధ్య సమన్వయ లోపం .. భక్తులకు శాపం
- ❖ తిరుపతి రైల్వే స్టేషన్ వద్ద అడిగినంత ఇవ్వకుంటే దాడులకు దిగుతున్న ఆటో డ్రైవర్లు , కనిపించని టాస్క్‌ఫోర్స్ కమిటీ
- ❖ అభాసు పాలవుతున్న కూటమి ప్రభుత్వం
- ❖ రక్షణ చర్యలు తీసుకోని పక్షంలో పరిస్థితి చేయి దాటే అవకాశం

**తిరుపతి, పబ్లిక్ టుడే, ఆగస్టు 8**

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు తిరుపతిలో రక్షణ కరువవుతుంది. తమ మొక్కల్లో భాగంగా శ్రీవారికి నిలువ దోపిడీ ఇచ్చేందుకు వచ్చే భక్తులను తిరుపతిలో ఆటో టాక్స్ డ్రైవర్లు నిలువు దోపిడీ చేస్తున్నారు. తిరుమల,తిరుపతి తో పాటు శ్రీకాళహస్తి,కాణిపాకం, శ్రీనివాస మంగాపురం, తిరుచానూరు, అప్పలాయ గుంట, నాగలాపురం, గుడిమల్లం తలకోన వంటి దర్శనీయ సందర్శన, ఆధ్యాత్మిక క్షేత్రాల పర్యటనకు వచ్చే భక్తులను ఆటో, టాక్సీ డ్రైవర్లు నిలువునా దోచుకుంటున్నారు. అడిగినంత ఇవ్వకుంటే దాడులకు దిగుతూ ఆటో డ్రైవర్ల అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. శుక్రవారం తిరుపతి రైల్వే స్టేషన్ వద్ద అడిగినంత ఇవ్వకుండా టీటీడీ ఫ్రీ బస్సు ఎక్కుతున్న భక్తులపై ఆటో డ్రైవర్లు దాడి చేసిన సంఘటనే ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది.

### లెక్కకు మించిన ఆటోలు.. లెక్క తప్పుతున్న విధానాలు

తిరుపతి నగరంలో సుమారు ఐదులక్షలు మంది జనాభా వున్నారు. విద్యా కేంద్రం ఆధ్యాత్మిక క్షేత్రం కావడంతో ప్రతినిత్యం వేలాది మంది భక్తులు,







# తిరుపతిలో వైసీపీదే రాజ్యం!

(మొదటి పేజీ తరువాయి)
ప్రతినిధిగా చెపితే కానిస్టేబుల్, విఆర్ఓ కూడా లెక్క చేయరని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ కార్యాలయం, టిటిడి, పోలీసు శాఖలో పలువులు వైసిపి కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. భూకబ్జాలు చేసి కోట్లు గడించిన ఒక సీఐ తిరుపతిలో పనిచేస్తున్నారని చెప్పారు.కొందరు కూటమి నేతలు వైసిపి నాయ ౧కులతో చేతులు కలిపి భూ కబ్జాలు, అక్రమాలు చేస్తున్నారంటూ ఆరోపణలు గుప్పించారు. తోపుడు బండ్ల వారి వద్ద మామూళ్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా, తిరుపతి నగర ప్రజల్లో చర్చనీయాం శాలుగా మారాయి. సుధాకర్ రెడ్డి అక్షర సత్యాలు చెప్పారని టిడిపి నేత ఒకరు చెప్పారు. జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తిరుపతికి వస్తే వైసిపి నుంచి వచ్చిన మహిళా కార్పొరేటర్ ను వెంట పెట్టుకుని తిరుగుతారని అన్నారు. ఆమెను నేరుగా సీఎం వద్దకు తీసుకుని వెళతారని, మహానాడు వేదికపై కూర్చోపెట్టారని తెలిపారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చుట్టూ వైసిపి వారే ఉంటారని చెప్పారు. లోకేశ్ పదవులు ఇచ్చిన వారిలో కొందరు కోవర్టులని చెప్పారు. తిరుపతి జిల్లాలో ఉన్న ఇతర అధికార ప్రతినిధులు ఒక రోజు కూడా వైసిపి నేతలను విమర్శించడం తాము చూడలేదని ఒక సీనియర్ కార్యకర్త అన్నారు. తిరుపతిలో ఆరుగురు రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ చైర్మన్లు ఉన్నా ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిరుపతి పార్లమెటు అధ్యక్షుడు, నియోజక వర్గం ఇంచార్జి, నగర అధ్యక్షుడు లాంటి పదవులు దమ్మున్న వారికి ఇవ్వాలని కొందరు సూచించారు.

## తిరుపతిలో..
# భక్తులకు రక్షణ కరవు

(మొదటి పేజీ తరువాయి)
విద్యార్థులు, వ్యాపారులు తిరుమల తిరుపతి సందర్శనార్థం దేశ విదేశాల నుంచి వస్తుంటారు. అయితే వస్తున్న యాత్రకులకు నగరవాసులకు పది నుంచి 15 వేల ఆటోలు ఉంటే సరిపోతుంది. అయితే 25 వేల కు పైగా ఆటోలు నగరంలో తిష్ట వేయడంతో అనారోగ్యకర పోటీ ఏర్పడి భక్తులను దోచుకోవడమే పనిగా మారింది. తిరుపతి రైల్వే స్టేషన్ బస్టాండ్ వద్ద ప్రతినిత్యం తిరుమల తిరుపతి సందర్శనార్థం వచ్చే యాత్రికులు అనేక మోసాలకు దోపిడీలకు గురి అవుతూనే ఉంటారు. చాలామంది బాధ్యత యాత్రికులు తమ కష్టాలు బాధలు ఎవరికి చెప్పుకోవాలో చెప్పుకోవాలో తెలియక మౌనంగా బాధను భరిస్తూ యాత్రను ముగిస్తున్న సంఘటనలు కో కొల్లలు.



**కనిపించని టాస్కోఫ్ఫోర్స్ కమిటీ...**

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే యాతృకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నగర అభివృద్ధికి బాటలు వేసేందుకు ఏర్పాటుచేసిన టాస్కోఫ్ఫోర్స్ కమిటీ పూర్తిగా కనుమరుగయింది. టిటిడి ఈవో చైర్మన్ గా ఉన్న ఈ కమిటీలో తిరుపతి ఎమ్మెల్యే, ఎంపీ లతోపాటు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, తుడా చైర్మన్, మున్సిపాలిటీ కార్పొరేషన్ కమిషనర్, రెవెన్యూ, రైల్వే,ఆర్టీసీ, పర్యాటక, టెలికం, విద్యుత్ ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల తదితర శాఖల అధికారులు సభ్యులుగా ఉండేవారు. అన్ని శాఖల సమన్వ యంతో ప్రతి మూడు నెలలకు ఒక మారు టాస్కోఫ్ఫోర్స్ కమిటీ సమావేశాలు గతంలో నిర్వహించేవారు. గతంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఈ విధానాన్ని తీసుకు వచ్చారు. టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు తోపాటు రక్షణ ఉండేది. వివిధ శాఖల అధికారులు తమ సాధకబాధకాలను కమిటీ దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుకునేవారు. టీటీడీ పెద్దన్న పాత్ర పోషిస్తూ ప్రధానంగా యాత్రి కులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే వారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో టాస్కోఫ్ఫోర్స్ కమిటీల ఊసే లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతున్నా ఇప్పటివరకు ఒక్క టాస్క్ ఫోర్సు సమావేశం కూడా నిర్వహించలేదు. దీంతో శ్రీవారి దర్శనార్థం వచ్చే యాత్రికుల సౌకర్యాలను పట్టించుకునే నాధుడే కరువ య్యారు. యాత్రికు లను ఆటో ట్యాక్సీ డ్రైవర్ లో మరో హోటల్ లో యాజమాన్యాలు తిరుపతిలోనే నిలువు దోపిడీ చేస్తూ అందినంత దోచుకుం టున్నారు. బ్యాగులు, శరవాణిలు, నగలు చోరీకి గురైనా అటు పోలీస్ స్టేషన్లలో , రైల్వే,ఆర్టీసీ రక్షణ దళంలో న్యాయం జరుగుక యాత్రికులు మౌనంగా రోదిస్తున్నారు.

**దోపిడీదారులకు రాజకీయ పార్టీల అండ...**

శ్రీవారి దర్శనార్థం దేశ విదేశాల నుంచి వచ్చే యాత్రకులను తిరుపతిలో నిలువు దోపిడీ చేస్తున్న హోటల్లో ఆటో టాక్సీ డ్రైవర్ల వెనక రాజకీయ పార్టీల అండ ఉండడంతో పోలీసులు నిస్సహాయ స్థితిలో చూసి చూడనట్లు వ్యవహ రిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిబంధనలను పాటించాలని రౌడీయిజాన్ని ప్రోత్సహించరాదని యాత్రికులకు రక్షణ కల్పిం చాలని శాంతి భద్రతలకు విగాథం కలవకుండా చర్యలు చేపట్టాలని ఎప్పటికప్పుడు ఆదేశా లిస్తున్న అవి క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. ఏది ఏమైనా తిరుపతిలో రోజు రోజుకు అసాంఘిక కార్యక్రమాలు పెచ్చురెళ్ళుతున్నాయి. రౌడీ మూకల దౌర్జన్యాలు వికృత రూపం దాల్చుతున్నాయి. పరిస్థితి చేయి దాటక ముందే తిరుపతి పవిత్రతకు బంగం వాటిల్లక ముందే ప్రభుత్వం స్పందించి తక్షణ రక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## శ్రీ విఖనసాచార్యుల సన్నిధికి
# శ్రీ మలయప్పస్వామి



**తిరుపతి, పబ్లిక్ టుడే, ఆగస్టు 8**

తిరుమల శ్రీవారి ఆలయం నుండి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు ఆదివారం ఉత్తర మాడ వీధిలో గల శ్రీ విఖనసాచార్యుల సన్నిధికి వేంచేపు చేశారు. శ్రీ విఖనస మహర్షి జయంతి శ్రావణ పౌర్ణమి నాడు జరిగింది. ఆ మరుసటి రోజు స్వామి, అమ్మవార్లు శ్రీ విఖనసాచార్యుల సన్నిధికి వేంచేపు చేయడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవారి ఆలయంలో వైఖానస ఆగమం ప్రకారం నిత్యకైంకర్యాలు, సేవలు, ఉత్సవాలు జరుగుతాయి. ఈ వైఖానస ఆగమశాస్త్రాన్ని శ్రీ విఖనస మహర్షి రచించారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు శ్రీ విఖనసాచార్యుల సన్నిధికి వేంచేపు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఆస్థానం నిర్వహించి నివేదన చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పారు పత్తేదార్ శ్రీ బాల సుబ్రహ్మణ్యం, విఖనస ట్రస్టు కార్యదర్శి గంజాం ప్రభాకరాచార్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# గ్రామకంఠం భూమి కబ్జా

- పట్టా భూములకు దారి లేకుండా రాత్రికిరాత్రి ప్రహరీ నిర్మించిన వైసీపీ నేత డేవిడ్ రాజ్
- భారీగా ముడుపులు
- మా భూములకు దారి ఇవ్వకుంటే ఆత్మహత్యే శరణం అంటున్న బాధితురాలు
- గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు



**పిచ్చాటూరు, ఆగస్టు 10, పబ్లిక్ టుడే:** లక్షల రూపాయలు విలువచేసే ప్రభుత్వ గ్రామ కంఠం భూములను కబ్జా చేస్తున్న పట్టించుకునే నాధుడే కరివేయారు. చెన్నైకి దగ్గరగా ఉండడంతో భూములకు రెక్కలు వచ్చాయి. దీంతో మండలంలోని అడవి కొడియంబేడు గ్రామంలో సుమారు కోటి రూపాయలు విలువచేసే ప్రభుత్వ గ్రామ కంఠం భూమిపై డేవిడ్ రాజ్ అనే వైసీపీ నేత కన్నుబడింది. సమయం కోసం వేచి చూశాడు. 2024 ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రక్రియలో అధికారులు బిజీగా ఉన్న సమయాన్ని అదునుగా మలచుకుని కొట్లాది రూపాయల విలువ చేసే గ్రామ కంఠం భూమిని కబ్జా చేసేందుకు రాత్రికి రాత్రే పునాదులు వేశారు. పట్టా భూములకు దారి లేకుండా కబ్జాదారుడు డేవిడ్ రాజ్ అడ్డంగా గోడ కట్టడంతో బాధితురాలు దమయంతి రెవెన్యూ, పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే డేవిడ్ రాజ్ నుంచి భారీగా ముడుపులు అందుకున్న అధికారులు తమకు సంబంధం లేదంటూ తప్పించుకుంటున్నారు. పంచాయతీ రెవెన్యూ అధికారులు ఒకరిపై ఒకరు సాకులు చూపుతూ కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జాదారులకు అప్పనంగా అప్పగిస్తున్నారు.

తమ పట్టా భూములకు దారి ఇవ్వకుండా గ్రామ కంఠం ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వైసిపి నేత డేవిడ్ రాజ్ వ్యవహారాన్ని తిరుపతి జిల్లా కలెక్టరేట్ లో పి జి ఆర్ ఎస్ లో కూడా బాధిత మహిళ దమయంతి ఫిర్యాదు చేశారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సత్తి వేడు పర్యటన సందర్భంగా కూడా ఆమె అర్జీ పెట్టుకున్నప్పటికీ ఫిర్యాదులను బుట్ట దాఖలు చేస్తూ సమస్యను పరిష్కరించడం లేదంటూ బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ వైసీపీ నేత డేవిడ్ రాజ్ కూటమి ప్రభుత్వంలోనూ చక్రం తిప్పుతూ విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని దమయంతి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేసినా, మండల తాసిల్దార్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో సత్య వేడు ఎమ్మెల్యే దృష్టికి కూడా సమస్యను తీసుకువెళ్లినప్పటికీ ఫలితం లేదు. తమ పట్టా భూములకు దారి లేకుండా చేస్తూ డేవిడ్ రాజ్ ప్రభుత్వ భూములను కబ్జా చేయడమే కాకుండా తమను చంపుతామని బెదిరిస్తున్నారని తమకు న్యాయం జరగని పక్షంలో ఆత్మహత్తే శరణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి విషమించక ముందే సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అభినయ్ రెడ్డి చెత్త మాటలు మానుకో

## - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు




**తిరుపతి, పబ్లిక్ టుడే:** నగరంలో చెత్త కుప్పలు పేరుకు పోయాయని మాజీ డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నాడని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విమర్శించారు. సుందరయ్య నగర్ లోని ట్రాన్సిట్ పాయింట్ వద్ద ఉన్న చెత్త వద్ద ఫోటులకు పోజులు ఇచ్చి ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై అభినయ్ రెడ్డి విమర్శలు గుప్పించారని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. డిప్యూటి మేయర్ గా పని చేసిన వ్యక్తికి ట్రాన్సిట్ పాయింట్ అంటే తెలవదా అని ఆయన ప్రశ్నించారు. సుందరయ్య నగర్ లో అభినయ్ రెడ్డి డిప్యూటీ మేయర్ గా ఉన్నప్పుడు ట్రాన్సిట్ పాయింట్ ఉందన్న విషయం మరిచి ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వార్డులోని వీధుల్లో చెత్త ఊడ్చాక ట్రాన్సిట్ పాయింట్ లో చెత్తను పోసి ఉదయం, రాత్రి డంపింగ్ యార్డ్ కు తరలించడం నిత్యం జరిగే పని అని ఆయన చెప్పారు. స్వర్ణాంధ్రా – స్వచ్ఛాంధ్ర గురించి మాట్లాడే అర్హత అభినయ్ రెడ్డికి లేదని ఆయన విమర్శించారు. ఐదేళ్ళ వైసిపి పాలనలో పారిశుధ్యం ఎలా ఉండేదో ప్రజలందరికీ తెలుసని ఆయన చెప్పారు. గత నెలలో స్వచ్ఛ సూపర్ లీగ్ లో తిరుపతి గెలుపొంది ప్రెసిడెన్షియల్ అవార్డును రాష్ట్రపతి చేతుల మీదుగా వైసిపికి చెందిన మేయర్, కమిషనర్ మౌర్యాలు స్వీకరించారని ఆయన తెలిపారు. పరిశుభ్ర నగరంగా తిరుపతి ఉందా లేదా అని తన సొంత పార్టీకి చెందిన మేయర్ ను అభినయ్ రెడ్డి అడిగి తెలుసుకుంటే బాగుటుందని ఆయన సూచించారు. పూటకో వేషంతో సొంత మీడియాకు తోడు సోషల్ మీడియాలో నిత్యం అబద్దాలు ప్రచారం చేసుకోవడం అభినయ్ రెడ్డి మానుకోవాలని హితవు పలికారు. వందలాది పారిశుధ్య కార్మికులు, ఉద్యోగులు తిరుపతిని పరిశుభ్రంగా ఉంచేందుకు నిత్యం కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. వారి కృషిని అభినందించాల్సింది పోయి అభినయ్ రెడ్డి ఆరోపణలు చేయడం తగదన్నారు. ఎన్నికల్లో లబ్ది కోసం టిటిడి నిధులు కొల్లగొట్టే ఎత్తుగడలో భాగంగా రెండు వేల మంది పారిశుధ్య కార్మికులను పెట్టుకోవాలన్న మీ దుర్బుద్ధిని ఎన్డీఏ కూటమి నాయకులు అడ్డుకోవడంతో అక్కసుతో ఆరోపణలు చేయడం అభినయ్ రెడ్డికి నిత్యకృత్యమైందని ఆయన తప్పుపట్టారు. ఇకనైనా అసత్య ఆరోపణలు అభినయ్ రెడ్డి మానుకోవాలని ఆయన సూచించారు.



## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి ఆగస్టు 10, పబ్లిక్ టుడే :** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆగస్టు 11 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## శ్రీ బ్రహ్మర్షి ఆశ్రమంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**రామచంద్రాపురం, పబ్లిక్ టుడే:** మండలంలోని శ్రీ సిద్దేశ్వర తీర్థ శ్రీ బ్రహ్మర్షి గురూజీ ఆశ్రమంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అనేకమంది పాల్గొని కంటి పరీక్షలు చేసుకున్నారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలోని సి.రామాపురం దగ్గర ఉన్న శ్రీ సిద్దేశ్వర తీర్థ శ్రీ బ్రహ్మర్షి గురూజీ ఆశ్రమంలో చెన్నై మెట్రో మహావీర్ క్లబ్, తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి సిబ్బంది సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి మండలంలోని అనేకమంది వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. పలువురికి ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు ఆపరేషన్ల అవసరమైన వారికి అరవింద్ ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు వైద్యులు తెలిపారు. వచ్చిన ప్రజలకు ఆశ్రమ నిర్వాహకులు అల్పాహారంతో పాటు అన్నదానం చేశారు. ఈ వైద్య శిబిరంలో అరవింద్ ఆసుపత్రి డాక్టర్ తనుజ, ఆశ్రమ ప్రతినిధులు సుభాష్ జైన్, చంద్ర కొఠారి, ఉదయ్ చంద్, రాంప్రకాష్, విజయ్ కుమార్ రెడ్డి, తది తరులు పాల్గొన్నారు.



## నేడు పనపాకంలో సుపరిపాలనలో తొలి అడుగు



**చంద్రగిరి, పబ్లిక్ టుడే:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటలకు పనపాకం గ్రామంలో నిర్వహించనున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎ. బాలకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో ఫలితాలు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యఅతిథిగా హాజరై ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు చంద్రగిరిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఎమ్మెల్యే పులివర్తి నాని "రీజినల్ కోడింగ్ సెంటర్" ను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## తోతాపురికి 12 రూపాయలు చెల్లించాల్సిందే



**చిత్తూరు ఆగస్టు 10, పబ్లిక్ టుడే:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని మామిడికాయల మార్కెట్ యార్డులో ఆదివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతుల సంక్షేమ సంఘ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడి రైతులకు మద్దతు ధర 12రూ ఇవ్వాల్సిందే నని వారు డిమాండు చేశారు. ఈనెల 13వ తేదీ నిర్వహించే ర్యాలీ ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అలాగే 50వేల రైతుల సంతకాలతో త్వరలో ముఖ్యమంత్రిని కలిసి మామిడి రైతుల సమస్యలు గురించి విన్నవించేందుకు వెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆనంద నాయుడు, జనరల్ సెక్రెటరీ హరిబాబు చౌదరి, రైతు సంఘం అధ్యక్షుడు నేతాజీ నాయుడు, తవణంపల్లి బిఓడి మెంబెర్ టీ కే చంద్రమౌళి, జయ చంద్ర నాయుడు, శ్రీనివాస నాయుడు, ఎం వరదరాజులు, నాగరాజ్, ఢిల్లీరాజ్, టి రాజేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత జీవకోన ప్రభుత్వ లక్ష్యం



**తిరుపతి, పబ్లిక్ టుడే :** జీవకోనలోని జీవలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణాన్ని ఆనుకుని ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్ట్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎస్పీ హర్షవర్ధన రాజు, డిఎఫ్ ఓ వివేక్ లు ఆదివారం ప్రారంభించారు. జీవకోనలో గత ఐదేళ్ళ కాలంలో అసాంఘిక కార్యక్రమాలు పెరిగిపోవడంతో ఎన్నికల సమయంలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరడంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. తిరుపతికి జీవనాడిలాంటి జీవకోన ఇంకా వెనబడే ఉందని ఆయన చెప్పారు. వివిధ జిల్లాల నుంచి జీవనోపాధి కోసం తిరుపతికి వచ్చి జీవకోనలో స్థిరపడిన వారు అధికంగా ఉన్నారని ఆయన తెలిపారు. కొందరు గంజాయి అమ్మకాలు, అసాంఘిక కార్యక్రమాలతో జీవకోనకు చెడ్డ పేరు తెస్తున్నారని ఆయన చెప్పారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పోలీసులు స్వేచ్ఛగా పని చేస్తూ డ్రోన్స్ ద్వారా పర్యవేక్షిస్తూ అసాంఘిక కార్యక్రమాలను, గంజాయి అమ్మకాలను నియంత్రించారని ఆయన తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి జెఎంసి ట్రస్ట్ ద్వారా రెండు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్స్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మొన్నటి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ కల్పించిన జీవకోన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన చెప్పారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. తల్లితండ్రులు కూడా యువత చెడుమార్గం పట్టకుండా జాగ్రత్త వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అసాంఘిక కార్యక్రమాలు అరికట్టేందుకు విజుబుల్ పోలీసింగ్ లో భాగంగా జీవకోనలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ హర్షవర్ధన్ రాజు చెప్పారు. పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటులో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రత్యేక శ్రద్ధ చూపారని ఆయన తెలిపారు. డిఎఫ్ఓ వివిక్ సత్వరం స్పందించి అవుట్ పోస్ట్ ఏర్పాటుకు సహకరించారని ఆయన చెప్పారు. గంజాయి విక్రయాలు, అసాంఘిక కార్యక్రమాలకు కొందరు పాల్పడుతుండటంతో ఈ ప్రాంతానికి చెడ్డ పేరు వచ్చిందని ఆయన తెలిపారు. జీవకోన ప్రాంతానికి ఉన్న చెడ్డ పేరు పోవడానికి ప్రజలు, ప్రభుత్వ యంత్రాంగం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఎవరైనా ఆకతాయిలు న్యూసెన్స్ కల్పిస్తే వెంటనే పోలీసులు తెలపాలని ఆయన కోరారు. జీవకోన ప్రాంతంలో 150 డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడంతో అసాంఘిక కార్యకలాపాలు ప్రస్తుతం తగ్గాయని ఆయన తెలిపారు. అసాంఘిక కార్యక్రమాల జోలికి యువత వెళ్ళరాదని ఆయన కోరారు. పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటులో ఎమ్మెల్యే ఎంతో చొరవ చూపారని డిఎఫ్ ఓ వివేక్ తెలిపారు. జీవలింగేశ్వర స్వామి ఆలయ మార్గం నుంచి అటవీప్రాంతంలోకి వెళ్ళే వారని ఇప్పుడు ఆ అవకాశం తగ్గిపోతుందని ఆయన చెప్పారు. వన్యప్రాణుల సంరక్షణ అటవీ శాఖ ప్రధాన విధి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అన్నా రామకృష్ణ, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, ఏఎస్పీ రవిమనోహరాచ్చారి, డిఎస్పీ భక్తవత్సలం, సిఐ రామ్ కిషోర్, కార్పోరేటర్లు అన్నా అనిత, అన్నా సంధ్య, దూది కుమారి, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి

## కలవగుంట భరత్ రెడ్డి

**శ్రీకాళహస్తి, ఆగస్టు 10, పబ్లిక్ టుడే:** పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిపై తొట్టంబేడు మండలం ,వి ఎం పల్లి, జ్ఞానమ్మ కండ్రిగ, కొత్త కండ్రిగ, బసవయ్య పాలెం, కన్నలి, సింగమాల, పొయ్య, లింగమ నాయుడు పల్లి, నెలబలి క్రాస్ సమీపంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ రహదారిపై శ్రీకాళహస్తి- నెలబలి క్రాస్ మధ్య నిత్యం ఏదో ఒకచోట



ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు పోతున్నాయన్నారు. అయినా అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ ప్రమాదాల వలన ఎన్నో కుటుంబాల్లో విషాదం నిండుతోందన్నారు. ఈ మార్గంలో భవిష్యత్తులో ప్రమాదాలు అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా ఈ మార్గంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలవగుంట భరత్ రెడ్డి కోరారు. అదేవిధంగా వాహనదారులు వేగపరిమితి కోసం వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలపై వాహన చోదకులకు అవగాహన కల్పించడం, గ్రామాలకు వెళ్ళే ప్రధాన రహదారి వద్ద లైట్లు ఏర్పాటు చేయడం, నిత్యం పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించడం వంటి పనులు చేయాలని కలవగుంట భరత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# బైక్ ను ఢీ కొట్టిన కారు.. వ్యక్తి దుర్మరణం

**తొట్టంబేడు, ఆగస్టు 10, పబ్లిక్ టుడే:** రేణిగుంట- నాయుడుపేట జాతీయ రహదారి తొట్టంబేడు మండలం పొయ్యి పంచాయతీ మల్లి గుంట క్రాస్ రోడ్ సమీపంలో ఆదివారం ఉదయం11 గంటల సమయంలో కారు బైక్ ను ఢీకొనడంతో ఒక వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన చోటుచేసుకుంది.ఈ విషయం మీద తొట్టంబేడు మండలం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ బలరాం తెలిపిన వివరాల మేరకు మండలంలోని లింగం నాయుడు పల్లి పంచాయతీ హరిజనవాడలో నివాసముం టున్న కోగిల ఓసూరయ్య, వెంకటమ్మ దంపతుల కుమారుడు కోగిల జయరాం (37) ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని కాసాగార్డెన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న తన కుమార్తె వర్షిని తో మాట్లాడి తిరిగి తన స్వగ్రామానికి వస్తున్న క్రమంలో మల్లిగుంట



క్రాస్ రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. హైవే మొబైలింగ్ వారు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించడంతో పోలీస్ శాఖ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ స్థానికులతో కలిసి క్షతగాత్రుని వెంటనే శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తీసుకుని వెళ్లగా అక్కడి వైద్యులు పరిశీలించి అప్పటికే అతను మృతి చెందినట్లు తెలిపారని అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సోమవారం పోస్టుమార్టం నిర్వహించి మృతిని బంధువులకు అప్పగిస్తామని తెలిపారు. మృతునికి భార్య రేణుక, కుమారుడు పవన్, కుమార్తె వర్షిని ఉన్నారు. లారీ డ్రైవర్ గా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించు కునేవాడు. కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు చనిపోవడంతో ఆ కుటుంబంలో ఉన్నవారు మాకు ఇంక దిక్కెవరు అని ఆసుపత్రి దగ్గర బోరున విలపించడం చూసి గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబ పెద్దదిక్కును పోగొట్టుకున్న ఆ కుటుంబాన్ని ప్రభుత్వమే అండగా నిలిచి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఆరోగ్యానికి మించిన సంపద లేదు

## అరిగిలవారిపల్లెలో ఉచిత మెగా వైద్య శిబిరంలో మణి యాదవ్

**చంద్రగిరి, పబ్లిక్ టుడే, ఆగస్టు 10:** ఆరోగ్యానికి మించిన సంపద లేదు,ఎన్ని కోట్ల రూపాయల ఆస్తులున్న,ఎంతమంది బంధువులు ఉన్న,మనిషి ఆరోగ్యానికి మించింది లేదని అందులో భాగంగానే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామని ఎస్వీ జూ పార్క్ మాజీ డైరెక్టర్ మణి యాదవ్ అన్నారు.ఆదివారం ఉదయం చంద్రగిరి మండలం, పనపాకం పంచాయతీ, అరిగిలవారిపల్లె గ్రామంలో నరేంద్ర హాస్పిటల్ వారు మణియాదవ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్వీ జూ పార్క్ మాజీ డైరెక్టర్ మణి



యాదవ్ మాట్లాడుతూ నరేంద్ర హాస్పిటల్ ఉచిత వైద్య సేవలను అరిగిలవారిపల్లె గ్రామంలో అందించడం సంతోషమన్నారు.ఈ వైద్య శిబిరంలో గ్రామంలోని ప్రజలందరూ ఆరోగ్యపరంగా తమ సమస్యలను డాక్టర్ల దృష్టికి తీసుకువచ్చి ఉచిత వైద్య సేవలను పొందడం సంతోషం అన్నారు.వైద్య శిబిరంలో, బిపి, షుగర్, ఎముకలు, కీళ్ల నొప్పులు, జనరల్ మెడిసిన్,తదితర వైద్య సేవలు అందించారన్నారు.తీవ్రమైన సమస్యలు ఉన్న వారిని తిరుపతి లోని నరేంద్ర ఆసుపత్రికి తీసుకెళ్లి ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య సేవలను అందిస్తామని నరేంద్ర హాస్పిటల్ డాక్టర్స్ తెలియజేశారని మణియాదవ్ అన్నారు.అలా తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ఉన్న వారి కోసం సోమవారం తమ వాహనముతో తీసుకెళ్లి ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకొని ఆరోగ్యం పూర్తిగా నయమైన తరువాత తిరిగి అరిగిలవారిపల్లె గ్రామానికి పంపుతామన్నారు. గ్రామాలలో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజలకు,ఎంతో ఉపయోగంగా ఉంటుందని మణి యాదవ్ అన్నారు.తమ గ్రామంలో ప్రతి సంవత్సరం ఉచిత వైద్య శిబిరాలను తాము నిర్వహిస్తున్నామని, అందులో భాగముగా మా కోరిక మేరకు డాక్టర్ నరేంద్ర తమ నరేంద్ర హాస్పిటల్ చే వైద్య బృందం మన గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి,ఉచితంగా మందులను పంపిణీ చేశారన్నారు.ఈ మెగా ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజలనుంచి విశేష స్పందన లభించింది.ఈ వైద్య శిబిరంలో చంద్రగిరి మండలం వైస్ యంపిపి బొజ్జా వెంకటరత్నం,వైద్య శిబిరం నిర్వహాలు పానేటి చెంగల్రాయులు, నరేంద్ర హాస్పిటల్ డాక్టర్ ఉదయ్ కుమార్,డాక్టర్ మౌనిక,శ్రీకాంత్, పిఆర్ఓ పురుషోత్తం,తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంట గంగమ్మ జాతరకు అంకురార్పణ

**రేణిగుంట, పబ్లిక్ టుడే:** రేణిగుంట పట్టణంలో వెలిసిన శ్రీ గంగమ్మ తల్లి జాతర బ్రహ్మోత్సవాలకు ఆదివారం అమ్మవారికి పాలాభిషేకంతో అంకురార్పణ జరిగింది. నడి వీధి గంగమ్మ త్రిశూలం నుంచి ఆలయ ధర్మకర్త,కమిటీ సభ్యులు, ముత్తైదువులు 216 కలశాలతో పాలను తీసుకుని డప్పుల దరువుల మధ్య ఊరేగింపుగా గంగమ్మ గుడి ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో



అమ్మవారి మూల విరాట్ కు అత్యంత వైభవంగా పాలాభిషేకం చేశారు. అనంతరం అమ్మవారి విశేషాలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య ఆలయ ధర్మకర్త సోల మల్లికార్జున్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు జ్యోతి నారాయణ, వి ఆర్ రావణన్ సదాశివరెడ్డి, ఉమేష్ ముదిరాజ్, ఎంజి రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, సూరి, చినబాబు, రేణు, భాస్కర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో గ్రీవెన్స్ డే

**రొంపిచెర్ల, ఆగస్టు 10, పబ్లిక్ టుడే:** పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో రొంపిచెర్ల, పులిచెర్ల మండలాల ప్రజల కోసం కలెక్టర్ సుమిత్ కుమార్ గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ అమరనాథ్, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న కలెక్టర్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు అందరూ హాజరవుతారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా యూటీఎఫ్ 52 వ ఆవిర్భావ దినోత్సవం



**చంద్రగిరి, పబ్లిక్ టుడే:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 52వ ఆవిర్భావ దినోత్సవం చంద్రగిరిలో యుటిఎఫ్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం చంద్రగిరిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ముందు యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు రామిరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకోసం యుటిఎఫ్ ముందంజలో ఉంటూ పోరాటాలు చేసి పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి ధనంజయ, ఉపాధ్యక్షులు హరికుమార్, ఉపాధ్యక్షురాలు లక్ష్మీ, కోశాధికారి చెంచయ్య, శ్రీరాములు, హరిప్రసాద్, కృష్ణమూర్తి రెడ్డి, సిద్దయ్య, రాజేంద్ర, దేవేంద్ర రెడ్డి, ఉత్తన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 21న రాగి రేకులకు టెండర్ కమ్ వేలం

**తిరుమల, పబ్లిక్ టుడే:** తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలకు హుండీ ద్వారా భక్తులు కానుకగా సమర్పిం చిన కాపర్ సిల్వర్ కోటెడ్ రాగి రేకులు



ఆగస్టు 21వ తేదీలలో టెండర్ కమ్ వేలం (ఆఫ్‌లైన్) వేయనున్నారు.ఇందులో కాపర్ (3000కేజీలు) -15 లాట్లు ఆగష్టు 21న వేలానికి ఉంచారు.ఇతర వివరాలకు తిరుపతిలోని హరేరామ హరేకృష్ణ రోడ్డులో గల టీటీడీ మార్కెటింగ్ కార్యాలయం (వేలం) 0877-2264429, నంబర్లలో కార్యాలయం పని వేళల్లో, టీటీడీ వెబ్‌సైట్ www.tirumala.org సంప్రదించగలరు.

పబ్లిక్ టుడే ఆగస్టు 11, 2025

# అంబేడ్కర్ శిలాఫలకం ఆవిష్కరణ



**పెద్దపంజాణి, ఆగస్టు 10, పబ్లిక్ టుడే:** రాజు పల్లి పంచాయతీ రాజు పల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి శిలాఫలకం పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి గారి సూచనల మ్యర అంబేద్కర్ శిలాఫలకాన్ని మాల మహానాడు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది రాజు పల్లి గ్రామంలో బాల రెడ్డి గారి సొంత స్థలం అంబేద్కర్ గారి శిలాఫలకానికి ఆవిష్కరించడానికి ఐదు అడుగుల సొంత స్థలాన్ని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి .అశోక్ గారు మాల మహానాడు మండల అధ్యక్షుడు .మంజునాథ్ ప్రచార కార్యదర్శి తిప్పయ్య కార్యదర్శి రామచంద్ర మండల్ యువత అధ్యక్షులు వెంకటేష్ దాసినపల్లి శివయ్య అప్పనపల్లి మునిరత్నం జయరాం జయప్ప ఎల్లప్ప మరియు ప్రజా సంఘ నాయకులు మరియు రాజు పల్లి పంచాయతీ దళిత కుటుంబ సభ్యులు మరియు రాజు పల్లి టిడిపి పంచాయతీ ప్రెసిడెంట్ మంజునాథరెడ్డి భాను ప్రతాప్ రెడ్డి రాజేష్ రెడ్డి మరియు బలరెడ్డి వాళ్ల కుమార్ రెడ్డి చంద్ర మోహన్ రెడ్డి గ్రామస్తులు నాగరాజా అంజప్ప శివయ్య మరియు ఇంకా కొంతమంది గ్రామస్తులు పాల్గొని ఈ శిలాఫలకాన్ని ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా జరుపుకున్న రాజు పల్లి పంచాయతీ కులమత బేధాలు లేకుండా అందరూ కలిసి ఆనందంగా జరుపుకోవడం జరిగింది.

## 14న మండల సర్వసభ్య సమావేశం

**రొంపిచెర్ల, ఆగస్టు 10, పబ్లిక్ టుడే:** ఈనెల 14వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు తమ అభివృద్ధి పనులపై నివేదికల ప్రతులను తీసుకొని రావాలని కోరారు. అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

## వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గా భీమాల భాస్కర్



**తొట్టంబేడు, ఆగస్టు 10, పబ్లిక్ టుడే:** తంగేళ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గా భీమాల భాస్కర్ ను నియమించినట్టు ఆది వారం ప్రభుత్వం ప్రకటించింది, ఈ సంద ర్భ సంఘం భీమాల భాస్కర్ మాట్లాడుతూ పిఎసిఎస్ చైర్మన్ గా నియమించినందుకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు సుధీర్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఆడను పలువురు నాయకులు అభినందించారు.

# గ్రీవెన్స్ సమావేశానికి మండల ప్రజలు విచ్చేయాలి

## అక్షింతల కృష్ణా యాదవ్



**శ్రీకాళహస్తి రూరల్, ఆగస్టు 10, పబ్లిక్ టుడే:** శ్రీకాళహస్తి నియోజకవర్గ స్థాయి ప్రజా గ్రీవిన్స్ పరిష్కార సమావేశాన్ని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు జిల్లా కలక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్లు సోమవారం నాడు పట్టణంలోని పంచాయతి రాజ్ అతిథి గృహంలో నిర్వహించ బడుతుందని శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు అక్షింతల కృష్ణా యాదవ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో అన్నదాత సూఖీభవ పథకం ప్రారంభ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి నియోజక వర్గంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు తమ సమస్యలను కలక్టర్,ఎమ్మెల్యే దృష్టికి తీసుకోని వెళ్లడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే స్పందించి కలక్టర్ తో మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవిన్ సెల్ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తిలో నిర్వహిం చాలని కోరారు. అందులో భాగంగా సోమవారం నాడు పబ్లిక్ గ్రీవిన్ సెల్ కార్యక్రమం ఏర్పాటు చేశారని అక్షింతల కృష్ణ యాదవ్ తెలిపారు.గత వైకాపా పాలనలో మండలంలోని రైతులకు తెలియకుండా పెద్దఎత్తున భూములు వారి పేరు నుంచి ఇతరుల పేరుతో ఆన్లైన్ లో మారిపోవడం జరిగింది. శ్రీకాళహస్తి మండల ప్రజలు, రైతులు విచ్చేసి తమతమ సమస్యల పరిష్కారానికి పబ్లిక్ గ్రీవిన్స్ సెల్ కార్యక్రమానికి విచ్చేసి సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ప్రజలు ప్రభుత్వ పథకాలు అందకుండా ఉన్నా మరేదైనా సమస్యలపై వారి ఫిర్యాదులు స్వయంగా అధికారులు స్వీకరించి సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసుకోని పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని మండల అధ్యక్షుడు ఆయన తెలిపారు.


# ముగిసిన కేంద్ర పర్యవేక్షక బృందం పర్యటన



**పెద్దపంజాణి, ఆగస్టు10, పబ్లిక్ టుడే:** కేంద్ర గ్రామీణభివృద్ధి శాఖ అమలు చేస్తున్న పథకాల పర్యవేక్షణ నిమిత్తం శుక్రవారం మండలానికి విచ్చేసిన కేంద్ర బృందం పర్యటన నేటితో ముగిసిందని ఇంచార్జ్ ఎంపీడీఓ శారదా దేవి తెలిపారు వీరు మాట్లాడుతూ కేంద్ర గ్రామీణభివృద్ధి శాఖ ప్రయోజిత కార్యక్రమలైన , హౌసింగ్ అవాస్ యోజన, గ్రామపంచాయతీ 15 ఆర్థిక సంగం నిదులు, సామాజిక భద్రత పింఛన్లు,స్వామిత్వ, తదితర కార్యక్రమాల అమలును వీరప్పల్లి లో కేంద్ర బృందాధికారి మనిగండన్ సహాయ బృందాధికారి ప్రశాంత్ కుమార్ వారు పరిశీలించించడం జరిగింది మొదట ఆయా గ్రామ పంచాయతీ యందు గ్రామ సభ నిర్వహించి వీరి పర్యటన ఉద్దేశాన్ని వివరించి తదుపరి ఒక్కో పథకానికి సంబంధించి రైతులు మరియు లబ్ధిదారులతో చర్చించి వారి అభిప్రాయాలను సూచనలను నమోదు చేసుకోవడం జరిగింది తదుపరి ఒక్కో పథకం నుండి గత మూడు సంవత్సరంలో జరిగిన పనులను పరిశీలించడం జరిగినది ఈ సందర్భంగా బృందాధికారులు మాట్లాడుతూ పథకాల అమలు సంతృప్తికరంగా ఉన్నాయని అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేస్తున్న గోకులం షెడ్లు మొక్కల పెంపకము రైతులు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు వీరితోపాటు లైసెనింగ్ అధికారి సునీల్ కుమార్ ఉపాధి ఏపీవో మురుగేషన్ ఏపిఎం నీరజ సర్పంచ్, పార్వతమ్మ వీరప్పల్లి ఎంపిటిసి సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శులు అంజప్ప, రాజశేఖర్, సచివాలయ సిబ్బంది, నాయకులు ఆదినారాయణ, మనోహర్, హరినాథ్, వెంకటప్ప,రాజా బాబు, వేణు కుమార్, గంగిరెడ్డి,మల్లి, ఆనంద, జయరాం రాజు,హరి, మరియు పంచాయతీ లోని గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలేజీలో విద్యార్థి ఆత్మహత్య

## కాలేజీ ఎదుట విద్యార్థులు తల్లిదండ్రులు ధర్నా



**సత్యవేడు, పబ్లిక్ టుడే:** నెల్లూరు జిల్లా అన్నమయ్య సర్కిల్ లో ఉన్న ఆర్ఎన్ఆర్ కాలేజీలో ఇంటర్ విద్యార్థిని హేమశ్రీ ఉరిసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తిరుపతి జిల్లా సత్యవేడు మండలం రాష్ట్ర పాల్యానికి చెందిన హేమశ్రీ గుర్తించారు, హాస్టల్ గదిలోనే ఉరేసుకుని ప్రాణాలు కోల్పోయింది. కాలేజీ యాజమాన్యమే చంపేసిందని తల్లిదండ్రులు ఆరోపిస్తు న్నారు. విద్యార్థి సంఘాలతో కలిసి కాలేజీ ఎదుట మృతురాలి కుటుంబ సభ్యులు బైఠాయించి నిరసన తెలిపారు. విద్యార్థి సంఘాల మద్దతు కాలేజీ ఎదుట ధర్నా నిర్వహిం చారు. ఆగ్రహానికి గురైన విద్యార్థి సంఘాల నేతలు.. కాలేజీ అద్దాలు ఫర్నిచర్ వగలగొట్టారు. పోలీసుల రంగ ప్రవేశం చేసి.. ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడారు. వేదాయపాలెం సీఐ శ్రీనివాస్ రావ్ విద్యార్థి సంఘ నేతలపై లాఠీఛార్జ్ చేశారు. నిరసన కారులను అక్కడి నుంచి చెదరగొట్టారు,కాగా.. మొదట విద్యార్థిని ఆత్మహత్య గురించి గుట్టుచప్పుడు కాలేజీ యాజమాన్యం వ్యవహరించింది. ఎవరికీ అనుమానం రాకుండా.. విద్యార్థినికి ఆరోగ్యం బాగాలేదంటూ ఆస్పత్రికి



తరలించింది. బాధితురాలి తల్లిదండ్రులకు సమాచారం అందించింది. కుమార్తె ఆరోగ్యంపై సమాచారం అందుకున్న తల్లిదండ్రులు హుటాహుటీన ఆస్పత్రికి తరలివచ్చారు. అయితే, విద్యార్థిని మెడ భాగంపై కమిలిన గాయాలు ఉండడంతో తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు.

# ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో విస్తృత ప్రచారం

**- కూటమి అభ్యర్థి విజయం ఖాయం**
**- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం**



**తిరుపతి పబ్లిక్ టుడే, ఆగస్టు 10:** అన్నమయ్య జిల్లా ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో ప్రజాదరణ కలిగిన కూటమి అభ్యర్థి ముద్దు కృష్ణమరెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేరని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం స్పష్టం చేశారు. ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసిపి తప్పుడు ప్రచారాలను తిప్పుకొడుతూ కూటమి పార్టీకి చెందిన బలిజ సామాజిక వర్గం ఏకతాటిపై కూటమి అభ్యర్థికి అండగా నిలుస్తూ డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్ర గ్రీన్ మరియు బ్యూటిపి కేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు ఎద్దుల సుబ్బరాయుడు, శ్రీనివాసరాజు, బుల్లెట్ రమణ తదితర నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కూటమి అభ్యర్థి ని అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బలిజ సామాజిక వర్గం సంఘీభావాన్ని తెలియజేస్తూ ఈ సమస్య వచ్చిన తమ అండగా నిలుస్తామని ఈ సందర్భంగా కూటమే నాయకులు తెలిపారు. ఒంటిమిట్టను రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు టీటీడీ నిధులు కూడా ఖర్చు చేసి జాతీయస్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ఒంటిమిట్ట ప్రాంతాన్ని అత్యంత సుందరంగా అభివృద్ధి చేసేందుకు ఉన్నారని తెలిపారు. కూటమి అభ్యర్థి గెలుపుతోనే అది సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో అరాచకం రాజ్యమేలిందని ఆరోపించారు. గతంలో ముఖ్యమంత్రిగా జగన్ ఏ ఎన్నిక కూడా ప్రజాస్వామ్యుతంగా జరిపిన దాఖలాలు లేవని ధ్వజమెత్తారు. పచ్చకామెర్ల వారికి లోకమంతా పచ్చగా కనబడినట్లు దొంగ ఓట్లతో, అరాచక పాలనతో పరిపాలన సాగించిన వైసీపీకి అంతా అలాగే కనిపిస్తుందని విమర్శించారు. వైసిపి ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని కుతంత్రాలు పండిన పులివెందులలో ఒంటిమిట్టలో జరిగే జడ్పిటిసి ఉప ఎన్నికలలో కూటమి అభ్యర్థి విజయాన్ని ఆపే శక్తి లేదని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

---

# ఘనంగా 6వ పారా జూనియర్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి పోటీలు

**29, 30, 31 తేదీల్లో మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో జాతీయ క్రీడలకు ప్రతిభావంతుల ఎంపిక**



**విశాఖపట్నం, పబ్లిక్ టుడే:** విశాఖపట్నం పోలీస్ బేరక్స్ వేదికగా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 6వ పారా రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ చూపి విజేతలైన భిన్న ప్రతిభావంతులైన క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విశాఖపట్నం కమిషనర్ ఆఫ్ పోలీస్ (సిపి) శంఖ బ్రత బాగ్చి (ఐపిఎస్) ఎమ్మెల్యేలు గణబాబు, వంశీకృష్ణ యాదవ్ తో కలిసి జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. ఈ పోటీలకు 18 జిల్లాల నుండి దివ్యాంగ క్రీడాకారులు 355 మంది వరకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రన్నింగ్, షాట్ పుట్, లాంగ్ జంప్, హై జంప్, డిస్కస్ త్రో, జావలిన్ త్రో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అత్యధిక ప్రతిభ చూపించిన క్రీడాకారులను ఈనెల 29, 30, 31 తేదీల్లో మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ లో జరిగనున్న 14వ జాతీయ పారా జూనియర్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్-2025 పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి. రామస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారా ఒలంపిక్ కమిటీ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ ఎస్.బాబుగారు,డిసబుల్ వెల్ఫేర్ అదనపు సంచాలకులు (ఏడి) కవిత, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్. వెంకటేశ్వరరావు, డాక్టర్ రఘు, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదిపల్లి ప్రశాంత్, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ విశాఖపట్నం గౌరవ అధ్యక్షులు శీతల్ మదన్, అన్ని జిల్లాల అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు, కోచ్ లు, పారా క్రీడాకారుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

---

## అయ్యప్ప భక్తుల ఆధ్యాత్మికతను పెంపొందించే విధంగా కృషి చేస్తా

**- మండల ప్రచార కార్యదర్శి కృష్ణంరాజు**



**రేణిగుంట, పబ్లిక్ టుడే:** అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రేణిగుంట మండల ప్రచార కార్యదర్శిగా మండలంలోని గాజుల మండ్యం కాలనికి చెందిన కృష్ణంరాజు సోమవారం నియామ కమయ్యారు. మండలంలోని మామండూరు గ్రామంలోని ఆదివారం రాములవారి గుడి వద్ద అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి తిరుపతి జిల్లా గౌరవ అధ్యక్షులు ముని శంకర్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా గాజుల మండలం కాలనీకి చెందిన కృష్ణంరాజును అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మండల ప్రచార కార్యదర్శిగా నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ... అయ్యప్ప భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం, ధర్మ ప్రచారం చేస్తానని అన్నారు. సామాజిక సేవ చేయడం అయ్యప్ప భక్తుల మధ్య ఐక్యత కోసం పని చేస్తానని, భక్తుల ఆధ్యాత్మికతను పెంపొందించి వారి నైతిక విలువలను అభివృద్ధి చేసే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. మండల ప్రచార కార్యదర్శిగా నియమించినందుకు జిల్లా సమన్వయకర్త మునిరాజాకు, జిల్లా గౌరవ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రచార కార్యదర్శి కి పలువురు శుభాకాంక్షలు

## ఆరుగురు ఎర్రచందన స్మగ్లర్లు అరెస్ట్



**కడప అర్బన్ :** జిల్లాలోని లంకమల్ల అటవీ ప్రాంతంలో ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్న వారిపై పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించి ఆరుగురు ఎర్రచందన స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి సుమారు టన్ను బరువు ఉన్న 52 ఎర్రచందన దొంగలను, రెండు కార్లు, టూ వీలర్ స్వాధీనం చేసుకున్నారని ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం చాపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలిసి వాహనాలు తనిఖీ చేస్తూండగా కారులో ఎర్రచందనం దొంగలను గమనించి వాటిని స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. స్మగ్లర్లు ఇరగం రెడ్డి నాగ దస్తగిరి రెడ్డి, ముదిరెడ్డి రామమోహన్ రెడ్డి, ఉమ్మనబోయిన కళప్పయ్య, కాయలి శ్రీనివాసులు, బండ్రెడ్డి ఓబుల్ రెడ్డి, శనివారపు బాల గంగిరెడ్డి ని అరెస్టు చేశారని తెలిపారు. ఇరగం రెడ్డి నాగ దస్తగిరి రెడ్డి గతంలో మోస్ట్ వాంటెడ్ ఎర్రచందనం స్మగ్లర్ అని చెప్పారు. సుమారు 86 ఎర్రచందనం కేసులు, 34 దొంగతనాల కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. మూడుసార్లు పీడీ యాక్ట్ నమోదు చేశారని తెలిపారు. ఇతని భార్య లాలుబి పై కూడా ఎర్రచందనం కేసులు ఉన్నాయని చెప్పారు. ఈమె ప్రస్తుతం జైలులో ఉందని పేర్కొన్నారు. ఇతని కుటుంబ సభ్యులు లులూ బాషా, ఫక్రుద్దీన్, జాకీర్ పేరు మోసిన ఎర్రచందనం స్మగ్లర్లని తెలిపారు. వీరిపై వందల కేసులు, అనేకమార్లు పీడీ యాక్ట్ లు ఉన్నట్లు చెప్పారు.

# 16న ఎస్వీ గోసంరక్షణశాలలో గోకులాష్టమి వేడుకలు

**తిరుపతి, ఆగస్టు 10, పబ్లిక్ టుడే:** టిటిడి శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో ఆగస్టు 16వ తేదీన గోకులాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గోసంరక్షణశాలలో గోపూజ, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నారు. గోకుల నందనుడు, బృందావన విహారి, ద్వాపరయుగ పురుషుడైన శ్రీకృష్ణ భగవానుని జన్మదిన మహోత్సవాన్ని గోకులాష్టమిగా నిర్వహించడం హైందవ సంప్రదాయం. సనాతన హిందూ ధర్మ ప్రచారమే ప్రధాన లక్ష్యంగా స్వీకరించిన టిటిడి హిందువుల అతిముఖ్యమైన పండుగలలో ఒకటైన జన్మాష్టమి వేడుకలను తిరుపతిలో అత్యంత ఘనంగా నిర్వహించనుంది. సాక్షాత్తు శ్రీ కృష్ణగోలోకాన్ని తలపించే విధంగా టిటిడి శ్రీవేంకటేశ్వర గోశాలలో ఏర్పాట్లను చేయనుంది. భారీగా పందిళ్ళు, మామిడి తోరణాలు, పూమాలలతో అలంకారాలు చేపట్టనుంది. గోశాలలోని గోసంపదను అందంగా అలంకరించి భూలోక గోకులంగా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ముత్యాల రంగవల్లికలతో తీర్చిదిద్దుతున్నారు. గోశాలకు విచ్చేసే భక్తులు గోశాలలో బెల్లం, బియ్యం, పశుగ్రాసాన్ని భక్తులు స్వయంగా పశువులకు తినిపించే అవకాశాన్ని టిటిడి కల్పిస్తోంది. హైందవ ధర్మంలో గోవును "గోమాత"గా వ్యవహరిస్తూ అత్యంత ఉత్కృష్టమైన స్థానంలో నిలిపి ముక్కోటి దేవతలకు ప్రతీకగా గోవును కొలుస్తారు. అటువంటి గోవుకు మేతదానం చేస్తే మహాపుణ్యఫలమని భక్తుల భావన, నమ్మకం. కావున టిటిడి సందర్శకులకు గోశాలలోని గోవులకు గ్రాసాన్ని అందించి గోమాత మరియు స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరదమైనది. గోకులాష్టమి సందర్భంగా ఎస్వీ గోసంరక్షణశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఉదయం 5 నుండి 10.30 గంటల వేణుగానం, తిరుమల వేదపాఠశాల విద్యార్థులచే వేదపారాయణం, టిటిడి దాససాహిత్య ప్రాజెక్టు కళాకారులతో భజనలు, కోలాటాలు నిర్వహిస్తారు. ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు శ్రీ వేణుగోపాలస్వామివారి సన్నిధిలో గోపూజ, వేణుగోపాలస్వామి హారతి నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీ వేణుగోపాలస్వామివారి దర్శనం, ప్రసాదం పంపిణీ చేస్తారు. సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో హరికథ కార్యక్రమం నిర్వహించనున్నారు.

# పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలి

- ❖ పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలి ❖ సెప్టెంబర్ 1 తేదీన పెన్షన్ మార్చ్
- ❖ 20 ఏళ్లుగా 4 లక్షల మంది ఉద్యోగులకు ఇబ్బందులు
- ❖ ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ఈఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్







**తిరుపతి, ఆగస్టు 10, పబ్లిక్ టుడే:** గత 20 సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాలుగు లక్షల మంది సిపిఎస్ ఉద్యోగులు పెన్షన్ లేకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యపై గత ప్రభుత్వం హామీ ఇచ్చి నిర్లక్ష్యం వహించిందన్నారు, కనీసం ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం అయినా దృష్టి సారించి ఉద్యోగులకు జీవన్మరణ సమస్య అయిన ఈసమస్యను పరిష్కరించాలని సిపిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. కనీసం వృద్ధులకు ఇచ్చే సామాజిక పెన్షన్ల కూడా నగం కూడా 30 నుండి 40 ఏళ్ల పాటు సర్వీస్ చేసిన ప్రభుత్వ ఉద్యోగికి పెన్షన్ ఇవ్వకపోవడం అత్యంత బాధాకరమని ఆంధ్ర ప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎస్ రద్దు చేయాలని ఒకవైపు పోరాటాలు చేస్తుంటే అంతకంటే నష్టం చేకూర్చే విధంగా జిపిఎస్ పేరుతో లేదా యుపిఎస్ పేరుతో మభ్య పెట్టాలని ప్రభుత్వాలు చూడడం బాధాకరమని అన్నారు. 57 గవర్నమెంట్ మెమో ప్రకారం 2003లో ఎంపిక అయిన వాళ్లకు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం పాత పెన్షన్ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఏడాది పూర్తయినప్పటికీ సిపిఎస్ రద్దు పై ఉద్యోగులతో కనీసం చర్చలు జరపడం కానీ లేదా స్పష్టమైన హామీ ఇవ్వడం గానీ జరగలేదన్నారు. "పిఆర్సి, డిఏ, ఐ ఆర్" ఎ ఊసే లేదని పై సమస్యలపై ప్రశ్నిస్తుంటే ఉద్యోగ సంఘాల నాయకులపై సమస్యలు సృష్టించి ఉద్యోగ, ఉపాధ్యాయులను మానసికంగా బాధపెడుతున్నారని చీర్ల కిరణ్ వెల్లడించారు. సిపిఎస్ రద్దు హామీ గుర్తు చేస్తూ వేలాదిమంది సిపిఎస్ ఉద్యోగులపై ఉన్న అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐ.ఆర్, డి ఏ, బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, పి ఆర్ సి ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, సిపిఎస్ ఉద్యోగులకు వెన్నుపోటు పొడిచిన రోజుగా భావిస్తూ సెప్టెంబర్ 1 వ తేదీన విజయవాడ గుంటూరు ల మధ్య "పెన్షన్ మార్చ్" చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.

రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎస్ ఉద్యోగులను సమీకరించి సెప్టెంబర్ ఒకటో తేదీన జరుగునున్న పెన్షన్ మార్చ్ ఉద్యమ బాట పెద్ద ఎత్తున నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ఉద్యోగులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో పెన్షన్ మార్చ్ పోస్టర్లను ఉద్యోగులతో కలిసి ఆయన విడుదల చేశారు ఈ మీడియా సమావేశంలో ఏపీ సీపీఎస్ఈఏ తిరుపతి జిల్లా అధ్యక్షులు వంకీపురం పవన్, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తిరుపతి జిల్లా వైస్ ప్రెసిడెంట్ రామచంద్ర, ఫైనాన్స్ కార్యదర్శి శ్రీనివాసులు, సభ్యులు చలపతి తదితర ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అడవితల్లి బాట

# పనులు వేగవంతం

### అధికారులకు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆదేశం

**అమరావతి, పబ్లిక్ టుడే:** 'అడవితల్లి బాట' పనులను వేగవంతం చేయాలని, సవాళ్ళు ఎదురైతే ప్రణాళికాబద్ధంగా అధిగమించాలని పంచాయతీ అధికారులను డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణాలపై ఆదివారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకమిషనర్లు, ఇంజినీరింగ అధికారులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. అడవితల్లి బాట ప్రోగ్రామ్ ద్వారా 625 గిరిజన ఆవాసాలకు మెరుగైన రహదారి సౌకర్యం ఏర్పాటవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రోడ్ల నిర్మాణంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని, రెండు వారాలకు ఒకసారి శాఖాపరంగా సమీక్షించి నిర్మాణ పురోగతిపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పిఎం జన్‌మన్ పథకంతోపాటు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఉప ప్రణాళిక నిధులు కలిపి రూ.1,005 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. అడవితల్లి బాట పేరుతో రెండు దశల్లో చేపట్టిన పనుల్లో స్వాతంత్ర్యం వచ్చాక ఇప్పటి వరకు రహదారి సౌకర్యం లేని గిరిజన ఆవాసాలను సైతం అనుసంధానించేలా రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కూటమి ప్రభుత్వం-డోలీ రహిత గిరిజన ఆవాసాలు ఉండాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. అటవీశాఖ నుంచి రావాల్సిన అనుమతులపై త్వరలోనే శాఖతో సమీక్ష నిర్వహించి ఆ ప్రక్రియను సత్వరమే పూర్తి చేయిస్తామని తెలిపారు.

